W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

11-7-2025



## సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జాప్యం చేస్తే కాంట్రాక్ట్ రద్దు చేస్తాం



10

రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ చేపట్టిన సోలార్ ప్లాంట్ల నిర్మాణాలను ఒప్పందంలో పేర్కొన్న కాల పరిమితికి లోబడి పూర్తి చేయాలని, నిర్మాణ పనుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఏజెన్సీల కాంట్రాక్టులు రద్దు చేస్తామని, బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరించారు.



## డీలర్‌షిప్‌ల ముసుగులో దందా

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా, దేశ వ్యాప్తంగా మెడికల్ రంగంలోనే అత్యంత ఖరీదైన మందుల విక్రయం, కార్పొరేట్ ఆసుపత్రుల దందాకు కేంద్ర బిందువుగా మారుతోంది. ఖమ్మం జిల్లాలో నెలవారీగా రూ.800 కోట్లు నుంచి రూ.1,200 కోట్ల వరకూ జరిగే మెడికల్ వ్యాపారం, ఇది సాధారణ మందుల విక్రయం మాత్రమే కాదని, దీనిపైనే నకిలీ ఔషధాల మాఫియా, కమిషన్ లాలసపడ్డ డాక్టర్ల, అవినీతికి బానిసలైన అధికారుల తలంపులపై నిర్మితమైన వ్యాపార సామ్రాజ్యం అమలవుతోంది.

03

# కవిత ధూంధాం

భద్రాద్రికొత్తగూడెం, మహా

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుడిగాలి పర్యటన

- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుకు పరామర్శ
- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు
- భద్రాద్రి రామాలయ సమస్యపై పోరుబాట
- చంద్రబాబుకు లేఖ.. రేవంత్‌కు సవాల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కవిత పర్యటన గురువారం ధూంధాంగా సాగింది. కొత్తగూడెంలో తెలంగాణ జాగృతి సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ పై విమర్శలు చేస్తూ.. జిల్లా జాగృతి శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. పలువురిని తన సంస్థలో చేర్చుకుంటూ కండువాలు కప్పారు. సీఎం సెక్రటేరియట్‌కు వెళ్ళడం లేదని అన్నారు. రామాలయం భూముల పరిరక్షణకు చంద్రబాబుకు లేఖ రాస్తానని, పోరాడుతానని పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రేగాకాంతారావు మాతృమూర్తి మరణించడంతో ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించారు. జిల్లాలో భారీ కాన్వాయ్, తెలంగాణ జాగృతి జెండాలతో కవిత హల్ చల్ చేశారు.

## పోలీసు వేషంలో దోపిడీ గాథ!

ఖమ్మం జిల్లాలోని వ్యవసాయ మార్కెట్‌లో చోటు చేసుకున్న సంచలనాత్మక దోపిడీ ఘటనలో ఒక ఏసీపీ, ఇద్దరు కానిస్టేబుళ్లు శాఖాపరమైన శిక్షల బారిన పడ్డారు. పదవిని పక్కదారి పట్టించి, చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన పోలీస్ సిబ్బందిపై ఖమ్మం పోలీస్ కమిషనరేట్ చర్యలు తీసుకుంది. ఒకవైపు పోలీసులపై ప్రజల్లో నమ్మకం నెలకొల్పాల్సిన బాధ్యత ఉండగా, మరొకవైపు మిర్చి వ్యాపారిని బెదిరించి భారీగా నగదు దోచుకున్న దారుణ ఘటన ఖమ్మంలో భయానక చర్చకు దారితీసింది.



09

FOLLOW: @ANNTELUGU
11-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# గురువులకు ఘన సత్కారం

## గురువు తత్వం మన సంస్కృతిలో పునితమైనది

## బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు





**ఖమ్మం, మహా:** శ్రీ గురు పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం ఖమ్మం జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఖమ్మం బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. వేదికపై ప్రముఖ గురువులు, ఉపాధ్యాయులు, వేద పండితులు, సాంప్రదాయ కళల మాస్టర్లకు ఘన సన్మానం నిర్వహించారు. ముఖ్యంగా తేజశ్రీ, కొదండ రామాచార్యులు, తాంద్ర రాంప్రసాద్ గురుస్వామి, ఆరుట్ల శ్రీనివాసాచార్యులు, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి లను ప్రత్యేకంగా గౌరవించారు. వారందరికీ శాలువాలు కప్పి, మొమెంటోలు అందించి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ గురువు తత్వం మన సంస్కృతిలో పునితమైనది. గురువు బోధనలే విద్యార్థుల భవితకు బలం. గురువును 'పరబ్రహ్మ'గా భావించే దేశం మనది. ప్రతి విద్యార్థి తమ గురువును గౌరవిస్తూ, వారి ఆశయాన్ని నమ్మి ఎదగాలి. ప్రభుత్వాలు, ప్రైవేట్ విద్యాసంస్థలు గురువులకు కనీస గౌరవాన్ని కల్పిస్తూ, వేతనాలు సమయానికి చెల్లించాలి," అని పిలుపునిచ్చారు. ఇలాంటి వేడుకల ద్వారా గురుత్వాన్ని గుర్తించి, విద్య, సంస్కృతి పరిరక్షణకు బీజం వేయడం ప్రస్తుత సమాజానికి అవసరం అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ఇచ్చిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ వేడుకల్లో ఖమ్మం జిల్లా గురు పౌర్ణమి కన్వీనర్ మేకల నాగేందర్, గెంటేల విద్యాసాగర్ బీజేపీ ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, సుదర్శన్ మిశ్రా ,మందడపు సుబ్బారావు, తడుపునూరి రవీందర్ , మందా సరస్వతి, అత్తి విజయ రెడ్డి , నెల్లూరు బెనర్జీ, పొట్టి మూర్తి జనార్దన్, రజినీ రెడ్డి, శ్రీరామనేని మనీ, ఈశ్వరప్రగడ రాము, పాలెపు రాము తదితరులు పాల్గొన్నారు.



## వైరాలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**వైరా, మహా:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సుందరయ్య నగర్‌లోని శిరిడి సాయి మందిరం, గండగలపాడు అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. శిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. ఈ సందర్భంగా మందిర కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు బాబా దర్శనంతో మనశ్శాంతి పొందారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. మందిర కమిటీ అధ్యక్షుడు పొదపాటి నాగేశ్వరరావు, కోశాధికారి లగడపాటి బోస్, సభ్యులు నల్లమోతు వెంకటేశ్వరరావు, మాదినేణి ప్రసాద్, తల్లపురెడ్డి గోపాల్ రెడ్డి, మాదినేని సునీత తదితరులు పాల్గొన్నారు. భజన బృందం భక్తీ గీతాలతో వైభవాన్ని రెట్టింపు చేసింది. గురుపౌర్ణమి రోజున శిరిడి సాయిబాబాకు పూజలు చేయడం భక్తులకు శుభప్రదం అని నిర్వాహకులు తెలిపారు.

## అన్నారుగూడెంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

### ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**తల్లాడ, మహా:** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక శిరిడి సాయిబాబా దేవాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా వారికి మహిళలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి ప్రవీణ్ అభిషేకాలు, పూజలు చేశారు. మహిళలు తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక పరిహారం

### కుటుంబానికి చెక్కును అందిస్తున్న కోరం సురేందర్



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం ముత్యాలంపాడ్ ఎక్స్ రోడ్ గ్రామ పంచాయతీ లో గత రెండు సంవత్సరాల క్రితం చుక్కలబోడు గ్రామనికి చెందిన భూక్యా వెంకటేష్ విధ్యుత్ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి గత పాలకులు అతని మరణానికి కారణం అయ్యారు. ఈ విషయాని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకోవెల్లగా విద్యుత్ అధికారులు తో మాట్లాడి కుటుంబానికి ఆర్థిక సాయం అంది విధంగా చొరవ చూపారు ఈ జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ చేతుల మీద గా అతని భార్య కు ఐదు లక్షలు రూపాయలు అదించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ, ఏ ఈ ,లు మండల నాయకులు భూక్యా సర్దార్ నాయక్, రాము, రమేష్, రవి తదితరులు పాలొగొన్నారు.

## పలు నేరాలు చేసిన దొంగ అరెస్ట్



**ఖమ్మం క్రైమ్,మహా:** ఖమ్మం, రేవతి సెంటర్ కు చెందిన దొన్ వాన్ ప్రేమ్ కుమార్ అను పాత నేరస్తున్ని అరెస్ట్ చేసిన ఖమ్మం 2 వ టౌన్ పోలీసులు. అట్టి వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ళల్లో పలు దొంగతనాలు చేస్తూ, అనేక సార్లు జైలు కు వెళ్ళి వచ్చాడు. తిరిగి ఈ సంవత్సరం కూడా ఖమ్మం 2 వ టౌన్ పరిధిలో జనవరి నెలలో మామిళ్ళగూడెం, వెంకటేశ్వర స్వామి గుడిలో కొంత నగదు, ఖమ్మం ద్వారకా నగర్ లో ఒక ఇంట్లో రాత్రి పూట దొంగ తనం చేసి బంగారు వస్తువులు దొంగిలించాడు. తర్వాత ఏప్రిల్ నెలలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం వద్ద ఒక వ్యక్తి నడిచి వెళ్తుండగా అతని వద్ద గల రెండు బంగారు ఉంగరాలను దొంగిలించాడు. యింకా ఫెబ్రవరి లో ఖానాపురం హవేలీ పరిధి లో వరదయ్య నగర్ లో ఒక అపార్ట్ మెంట్ లో బంగారు వస్తువులను దొంగిలించాడు. అట్టి వ్యక్తి ని నిన్న అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనైనది.

FOLLOW: @ANNTELUGU
11-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# డీలర్‌షిప్ ముసుగులో దందా




## ఔషధాల వెనుక ఆదాయాల దోపిడీ

## బ్రాండెడ్ ఔషధాలకు బదులుగా జనరల్ మెడిసిన్

### మెడికల్ మాఫియా తో రోగులకు నరకయాతన ■ ఖమ్మం ఔషధ రాకెట్‌కి అధికార ఆశ్రయం

**రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా, దేశ వ్యాప్తంగా మెడికల్ రంగంలోనే అత్యంత ఖరీదైన మందుల విక్రయం, కార్పొరేట్ ఆసుపత్రుల దందాకు కేంద్ర బిందువుగా మారుతోంది. ఖమ్మం జిల్లాలో నెలవారీగా రూ.800 కోట్లు నుంచి రూ.1,200 కోట్ల వరకూ జరిగే మెడికల్ వ్యాపారం, ఇది సాధారణ మందుల విక్రయం మాత్రమే కాదని, దీనిపైనే నకిలీ ఔషధాల మాఫియా, కమిషన్ లాలసపడ్డ డాక్టర్ల, అవినీతికి బానిసలైన అధికారుల తలంపులపై నిర్మితమైన వ్యాపార సామ్రాజ్యం అమలవుతోంది. నాణ్యమైన మందుల పేరుతో డూప్లికేట్ ఔషధాలు అమ్మడం, వాటిని తక్కువ ధరకు సరఫరా చేసి భారీ లాభాలు గడించటం, కార్పొరేట్ వైద్యశాలలు వాటిని సద్వినియోగం చేసుకుని రోగుల ప్రాణాలను ఖతం చేయడం ...ఇవి రోజువారీ వ్యవహారంగా మారాయి. ఖమ్మంలో మెడికల్ మాఫియా రాజకీయ ఆశ్రయంతో రెచ్చిపోతుండగా, అనేక ఫార్మా కంపెనీలు జిల్లాని తమ పరీక్షా కేంద్రంగా మార్చేస్తున్నాయి.**

ఖమ్మం, మహా

ఖమ్మం నగరం ఇప్పుడు ఔషధాల కారిడార్‌గానే కాకుండా, డూప్లికేట్ మందుల గుట్టుగా మారుతోంది. నెలవారీ రూ.1000 కోట్ల పైచిలుకు ఔషధ వ్యాపారం ఖమ్మంలోనే జరగడం అనుమానాలకు తావిస్తోంది. దేశవ్యాప్తంగా డూప్లికేట్ మందుల ముఠాలు ఈ జిల్లాకే దారితీస్తుండటం వెనుక ఉన్న వ్యూహమేంటో అధికారులు పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులకు అవసరమైన మందులే లక్ష్యంగా అవి తయారవుతున్నాయి. బ్రాండెడ్ కంపెనీల మందులకు బదులుగా అనుమానాస్పద నకిలీలు ఇచ్చి, రోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

**ఖమ్మం మడిలో దాగిన వేల కోట్ల మందుల మార్కెట్**

#### డాక్టర్లే మాఫియాకు బానిసలు!

ఔషధ తయారీ సంస్థలు, డీలర్లు ఇచ్చే కమీషన్ల కోసం కొందరు వైద్యులు ఖాతలుగా మారిపోతున్నారు. ఏజెన్సీలు సూచించిన మందుల్నే రాయడం, ఆ మందులకు లభించే ఇన్సెంటివ్లు, విదేశీ పర్యటనలుఇవి వైద్యులకు లాలిపాపులుగా నిలుస్తున్నాయి. మానవీయతను పక్కనబెట్టి వ్యాపారానికి ఆసరాగా వైద్యులు మారడం అత్యంత ప్రమాదకర పరిణామం.

#### డూప్లికేట్ మందుల ముప్పు

తక్కువ ధరకు నకిలీ మందులు వస్తుండటం, వాటిలో అసలు ఫార్ములా 30-40 శాతం మాత్రమే ఉండటం, ఇది చికిత్స వైఫల్యానికి దారి తీస్తున్నది. మందుల లేబుల్లపై ముద్రించాల్సిన క్యూ ఆర్ కోడ్‌లు అసలు లేవు, లేదా ఉండినా స్కాన్ చేయగలిగే స్థితిలో ఉండడం లేదు. ఒకవేళ బాధితుడు ఫిర్యాదు చేస్తే తప్ప ఏ అధికారిణీ స్పందించకపోవడం ఇదే పరిస్థితికి నిదర్శనం.

#### ప్రభుత్వం - అధికారులు మౌనంగా ఎందుకు?

ఔషధ కంపెనీలు ఫిర్యాదు చేసినా, అధికారులు కేవలం చలానాలు వేయడం లేదా లంచాల కోసమే ఆకర్షితులవుతున్నారు. కేసులు నమోదు చేసి, దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉంది. ఖమ్మంలోనూ మెడికల్ మాఫియా హైదరాబాద్‌ను మించిన స్థాయికి చేరినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ తరహా మాఫియా నుంచి ప్రజలు కాపాడుకోవాలంటే, ప్రతి మందును ఉపయోగించే ముందు క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలి. మెడికల్ షాపులపై భరోసా లేకపోతే, ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించాలి. అవసరమైతే రిటైల్ ఔషధ విక్రయాలపై అధికారులకు ఫిర్యాదు చేయాలి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఔషధ వ్యాపారం మార్గదర్శకంగా ఉండాల్సిన చోట, అవినీతి, మాయామెడిసిన్, నకిలీ వ్యాపారం కేంద్రంగా మారడం బాధాకరం. ప్రభుత్వ పాలకులు, ఆరోగ్య శాఖ అధికారుల నిష్క్రియ, రాజకీయ ఆశ్రయంతో మెడికల్ మాఫియా రెచ్చిపోతుంది. ఇది కేవలం ఖమ్మం ప్రజల ఆరోగ్యానికి కాదు, రాష్ట్ర ప్రజల ప్రాణాలకు ప్రమాదం. అందుచేత వైద్య రంగం స్వచ్ఛంగా ఉండాలంటే... మందులు వ్యాపారంగా కాక, సేవగా మారాలంటే... ప్రజల అప్రమత్తతతో పాటు ప్రభుత్వ నిఘా మోటుగా కాక, శక్తివంతంగా ఉండాలి.

**మెడికల్ ఏజెన్సీల దురాక్రమణ**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 500కి పైగా మెడికల్ ఏజెన్సీలు, 3,500కి పైగా మెడికల్ షాపులు ఉన్నాయి. వీటి ద్వారా టన్నుల కొద్దీ డూప్లికేట్ మందులు గుట్టుగా బయట కొస్తున్నాయి. వీటిని అధికారికంగా నియంత్రించాల్సిన డ్రగ్ కంట్రోల్ శాఖ, ఆరోగ్య విభాగం అసలు స్పందించక పోవడం విచారం.

## ఖమ్మంలో కాంగ్రెస్ నేతల సమావేశం



**ఖమ్మం సిటీ, మహా:** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఖమ్మం లో జరిపిన సమావేశంలో సీనియర్ నేత చల్లా వంశీచంద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, మహబూబాబాద్ ఇంచార్జి పోట్ల నాగేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జులు చక్కిలం రాజేశ్వరరావు, దైదా రవీందర్, పెసర మహిపాల్ రెడ్డి, శాసనసభ్యురాలు మట్టా రాగమయి పాల్గొన్నారు. ఖమ్మం సిటీ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు కట్ల రంగారావు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి, అనుబంధ సంఘాల నేతలు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, పుచ్చకాయల వీరభద్రం, యువజన నేతలు యడ్లపల్లి సంతోష్, జెర్రిపోతుల అంజనీ కుమార్, కార్పొరేటర్ మహ్మద్ రఫీదాబేగం ముస్తఫా తదితరులు హాజరయ్యారు.

## ఏజెన్సీ చట్టాలపై కవితను కలిసిన సేవాలాల్ సేన నేతలు



**కొత్తగూడెం, మహా:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈ రోజు సేవాలాల్ సేన నాయకులు భేటి అయ్యారు. జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనుల హక్కుల పరిరక్షణ, స్థానిక సమస్యలపై వినతి పత్రం అందజేశారు. గిరిజనుల సామాజిక జీవన విధానం వేరు అయినప్పటికీ, అధికారులు 1/70 యాక్టు, పీసా చట్టాలను పాటించడం లేదని ఆరోపించారు. ఫలితంగా కార్పొరేట్ సంస్థలు ఏజెన్సీలో ప్రవేశించి ప్రజలను మోసం చేస్తున్నాయని పేర్కొన్నారు. గిరిజనేతరులకు గుడి చైర్మన్ పదవులు ఇవ్వడం, షెడ్యూల్ ఏరియాలో గిరిజనులకే నియామకాలు జరగాల్సిన ఉద్యోగాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం ఐటిడిఏలో ఏజెన్సీ డీఎస్సీ లేక నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ విషయాలన్నింటిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కవిత గారిని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రాథోడ్, కార్యదర్శులు భూక్య సంజీవ్ నాయక్, శ్రీను నాయక్, జిల్లా నేతలు లావుడియా వెంకటేష్ నాయక్, బానోతు నాగరాజు నాయక్, నాయక్, కిరణ్ నాయక్ పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు లాభదాయకం




**మధిర, మహా:** ఎర్రుపాలెం మండలంలోని నరసింహపురం గ్రామంలో జూలై 10న ఆయిల్ పామ్ పంటపై అవగాహన కార్యక్రమం జరిగింది. రైతు కర్నాటి రామకోటారెడ్డి తోటలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మధిర ఉద్యాన శాఖ అధికారి ఎ.విష్ణు, వ్యవసాయ అధికారి బి. సాయి శివ, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట చాలా లాభదాయకమని తెలిపారు. ఒకసారి నాటితే 30 ఏళ్ల పాటు దిగుబడి ఇస్తుందని, ఇది కోతల దాడులకు గురికాదని, ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు కూడా తక్కువగా ఉంటాయని వివరించారు. మార్కెట్ సౌకర్యం కూడా ఉందని చెప్పారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ మొక్కలపై రూ.200 విలువ గల మొక్కను కేవలం రూ.20కే అందిస్తున్నదని, నాలుగు సంవత్సరాలపాటు తోట నిర్వహణ ఖర్చులకు ఏటా ఎకరాకు రూ.4,200 చొప్పున అందజేస్తుందని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలు మరియు చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. మొత్తం మీద ఒక ఎకరానికి సుమారు రూ.50,918 విలువైన సబ్సిడీ రైతులకు లభిస్తుందని స్పష్టం చేశారు. రైతులు ఆయిల్ పామ్ సాగును అధికంగా తీసుకోవాలని, ప్రభుత్వ ప్రోత్సాహాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

# కోడిగుడ్ల సరఫరా టెండర్ ఫైనల్ చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం, మహా:** జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన కోడిగుడ్ల సరఫరా టెండర్ ను ఆగస్టు మొదటి వారం నాటికి ఫైనల్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి గురువారం జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ, శిథిలావస్థలో ఉన్న భవనాల మార్పు, కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మినహాయించి మిగిలిన సంక్షేమ హాస్టల్, కేజీబీవీ, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర విద్యా సంస్థలకు జిల్లా స్థాయిలోనే అవసరమైన కోడిగుడ్లు కొనుగోలు చేసేందుకు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కొనుగోలు కమిటీకి అధికారాలు అప్పజెప్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. జిల్లా కొనుగోలు కమిటీలో విద్యాశాఖ అధికారి, ఎస్సీ అభివృద్ధి అధికారి, బీసీ సంక్షేమ అధికారి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, గిరిజన సంక్షేమ అధికారి, రెసిడెన్షియల్ విద్యా సంస్థల జిల్లా కో-ఆర్డినేటర్లు, పశుసంవర్ధక శాఖ అధికారి, ఆగ్ మార్క్ అధికారులు సభ్యులుగా ఉంటారని అన్నారు. ఆగస్టు మొదటి వారం వరకు జిల్లాలో మధ్యాహ్నం భోజనం మినహాయించి మిగిలిన రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన గుడ్లను స్థానికంగా సరఫరా చేసేందుకు టెండర్లను ఫైనల్ చేయాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలు, కేజీబీవీలు, ఇతర విద్యా సంస్థలకు సరఫరా చేసే విధంగా టెండర్ ప్రక్రియ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నూతన టెండర్లు ఫైనల్ అయ్యే వరకు ప్రస్తుత సరఫరా ప్రక్రియ బ్రేక్ కాకుండా చూసుకోవాలని అన్నారు. జిల్లాలో శిథిలావస్థ భవనాలలో ఉన్న హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలను త్వరగా షిఫ్ట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. హాస్టల్స్ లో కామన్ డైట్ మెనూ అమలు జరిగేలా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ ను సంబంధిత అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తూ నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన క్యాంపులు చేపట్టాలని అన్నారు. పిల్లలకు సేవింగ్స్ ఖాతా, డబ్బులు ఎలా జమ చేసుకోవాలి, ఆర్థిక అంశాల గురించి వివరించాలని అన్నారు. జిల్లాలో 6వ తరగతి విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు ప్రారంభించి, దానిని ఎలా వినియోగించాలో అవగాహన కల్పించాలని అన్నారు. షెడ్యూల్ తయారు చేసుకుని ఏ పాఠశాలలో ఎప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో రిపోర్ట్ అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ అభివృద్ధి అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మీ, మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, సి.ఎం.ఓ. రాజశేఖర్, ఇంచార్జీ బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సేవలలో నాణ్యతకు ప్రాధాన్యం




**ఖమ్మం, మహా:** "వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు సంస్థ కట్టుబడి ఉంది. ప్రతి గ్రామానికి నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా పనిచేస్తాం అని"ఎన్‌పీడీసీఎల్ (ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ)లో ఇటీవల డైరెక్టర్ (ఆపరేషన్స్) టి. మధుసూదన్ , చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్ లు తెలిపారు. ఎన్‌పీడీసీఎల్ (ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ)లో ఇటీవల డైరెక్టర్ (ఆపరేషన్స్)గా నియమితులైన టి. మధుసూదన్ , చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్ లతో కలిసి గురువారం ఖమ్మంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో విద్యుత్ సరఫరా, రెవెన్యూ కలెక్షన్లు, మౌలిక వసతుల అభివృద్ధిపై అధికారులతో సమీక్ష జరిగింది. మధుసూదన్ మాట్లాడుతూ ౦ "వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు సంస్థ కట్టుబడి ఉంది. ప్రతి గ్రామానికి నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా పనిచేస్తాం" అని తెలిపారు. విశేషంగా, వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. వ్యవసాయ కనెక్షన్లను వేగంగా మంజూరు చేయాలని, ఫెయిల్ అయిన ట్రాన్స్ఫార్మర్లను తక్షణమే భర్తీ చేయాలని, బావులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్లు ఓవర్‌లోడ్ కావద్దని, వాటి కెపాసిటీని పెంచాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో దుర్బలంగా ఉన్న విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.

# పత్తి కొనుగోలుకు పీడీపీఎస్ విధానం విరమించుకోవాలి

## సీపీఐ ద్వారా నే కోనుగోలు చేయాలి -తెలంగాణ రైతు సంఘం

**కారేపల్లి, మహా:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పత్తి మద్దతు ధర కు తెలంగాణ రాష్ట్రం లో పత్తిని కొనుగోలు చేస్తున్న కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ని ఆ బాధ్యతల నుంచి తప్పించే ప్రయత్నానికి కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం. కారేపల్లి మండలం లో పాట్టిమీద గుంపు, బాజ్జుమల్లాయిగూడెం లలో పత్తి పంట పరిశీలన చేశారు. రైతుల నుంచి కౌలు రేట్లు, వివిధ రకాల పంటల సాగు పరిస్థితి, మిర్చి సాగు విస్తీర్ణం పై రైతుల నుంచి వివరాలు స్వీకరించారు . ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా మద్దతు ధర కు పత్తి కొనుగోలు చేయకుండా ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం ( పీడీపీఎస్) ను రాష్ట్రం లో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది అని తెలంగాణ రాష్ట్రం లో అత్యధికంగా పత్తి పండించే ఆదిలాబాద్ జిల్లాలో ఈ వ్యవసాయ సీజన్ లో అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది అని పత్తి రైతులకు తీవ్రంగా నష్టం వాటిలే అవకాశం ఉందని రాంబాబు అన్నారు. ఎంఎస్ పి విధానం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి పంటలు కొనుగోలు చేస్తుంది, పీడీపీఎస్ విధానం వల్ల రైతు తన పత్తి పంటను బహిరంగ మార్కెట్లో విక్రయించిన తర్వాత మార్కెట్ ధర కన్నా



ఎం.ఎస్.పి ఎంత తక్కువ ఉంటే ఆ మొత్తాన్ని నేరుగా డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) పద్ధతుల్లో రైతు ఖాతాల్లో జమ చేస్తారు అంటే ప్రభుత్వం రైతు దగ్గర పంటను కొనదు కానీ మార్కెట్లో రైతు నష్టపోయిన మొత్తాన్ని సర్దుబాటు చేస్తుందని నూతన పథకాన్ని ప్రవేశపెట్టారు గత వానాకాలం సీజన్లో 44 లక్షల ఎకరాల్లో 20 లక్షల మంది పైగా రైతులు పత్తి పంట సాగు చశారు ఇంత మంది రైతులకు బహిరంగ మార్కెట్లో విక్రయించిన తర్వాత వ్యత్యాసం ధర నగదు బదిలీ చేయడం సాధ్యం కాదు, మధ్యప్రదేశ్ లో 2016-17 లోనే 8 ప్రధాన పంటలకు పీడీపీ ఎస్ విధానాన్ని అమలు చేసి రైతులకు వ్యత్యాసాలు నిర్ధారించడంలో లోపాలు వ్యత్యాసపు ధర చెల్లింపులు ఆలస్యం మార్కెట్ ధరలు తేడాలు నిజమైన రైతులకు కాకుండా దళారులకు చెల్లింపులు వంటివి చోటు చేసుకోవటం తో మరుసటి సంవత్సరమై ఆ పథకాన్ని నిలిపివేశారని ఇప్పుడు తెలంగాణలో పీడీపీఎస్ ప్రయోగించడం పత్తి రైతులను నాశనం చేస్తుందని వెంటనే ఈ ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు కుందనపల్లి నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు,బాదావత్ శ్రీనివాసరావు,మన్నెం బ్రహ్మయ్య, వడ్లమూడి మధు యనమద్ది రామకృష్ణ మహిళా రైతులు పాల్గొన్నారు

# 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

**ఖమ్మం అర్బన్, మహా:** బిసి లకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్,



సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బిసిపిఎఫ్, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు. నేడు 10వ తేదీన హైదరాబాద్ లో జరిగే క్యాబినెట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్, ప్రణీల్ చందర్, సుర్వి యాదయ్య గౌడ్, దేవి రవీందర్, సుప్ప ప్రకాష్, వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్ నాయుకుడు శ్రీనివాస్ ముందస్తు అరెస్ట్

**నేలకొండపల్లి, జూలై 10 మహా :** ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడి కి వెళ్లకుండా స్థానిక పోలీసులు ఆ పార్టీ రాష్ట్ర యువజన ఉపాధ్యాక్షుడు పసుమర్తి శ్రీనివాస్ ను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడారు..ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేయటం, ప్రవేట్ పాఠశాలలు ఫీజుల నిలువు దోపిడి ని' ఆరికట్టాలని డిమాండ్ చేయటం నేరమా అని ప్రశ్నించారు. నిర్భందాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని అన్నారు. అరెస్టుతో వెనక్కి తగ్గేది లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకునేందుకు, ప్రవేట్ పాఠశాలల ఫీజలు నియంత్రణ చేసే వరకు ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తీరు మారాలని సూచించారు.

# సమాజంకు దిక్చూచి గురువులు

**నేలకొండపల్లి, జూలై 10 మహా :** సమాజం కు దిక్చూచి లు గురువులేనని నేలకొండపల్లి బీజెపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండలం లోని సింగారెడ్డిపాలెం, నేలకొండపల్లి గ్రామాలలో గురు పౌర్ణమి సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తల్లిదండ్రుల తరువాత గురువులే మార్గదర్శకులుగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, కళ్యాణం నాగేశ్వరరావు. సూరేపల్లి జ్ఞానరత్నం, ఎలిగేటి గిరి, గెల్లా నాగసాయి, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.



# మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

**ఖమ్మం,మహా:** మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు



కలెక్టర్, జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్య రైతుల సాధక బాధకాలను సుదీర్ఘంగా చర్చించారు. మత్స్య రైతులకు భీమా, కిసాన్ క్రెడిట్ కార్డు మంజూరు, ఇతర సదుపాయాల కల్పన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. భారతదేశంలో 3 సంవత్సరాలకు సరిపడా ఆహార ఉత్పత్తుల నిలువ సామర్థ్యం కలిగి ఉన్నామని అన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని యువత కూడా రైతాంగం వైపు ఆసక్తి చూపాలని అన్నారు.

# ఫారెస్టు నిర్లక్ష్యంతోనే ప్లాంటేషన్ పోడు జఠిలం

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం మాణిక్యారరావ్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు సమస్య ఫారెస్టు అధికారుల నిర్లక్ష్యంతోనే జఠిలం అయిందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ విమర్శించారు. గురువారం



ప్లాంటేషన్ పోడు ప్రాంతాన్ని ఐద్వా, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు సందర్శించి పోడుదారులతో మాట్లాడారు .ప్రత్యామ్నాయం పోడు చూపుతామని 2020 సంవత్సరంలో 60 మంది పోడుదారుల నుండి 50 హెక్టార్లు పోడును సేకరించిన ఫారెస్టు అధికారులు ప్రత్యామ్నాయ పోడు చూపకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు నాయకులకు తెలిపారు. న్యాయం అడిగితే కేసులు, నిర్భాంధాలు, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడుదారులను ఉద్దేశించి ఐద్వా నేత మెరుగు రమణ మాట్లాడుతూ పోడు ప్లాంటేషన్ చేసే సమయంలోనే ఫారెస్టు అధికారులు స్పందించి పోడు భూమి సర్ధుబాటు చేస్తే సమస్య ఇంత జఠిలం అయ్యేది కాదన్నారు. ప్లాంటేషన్ భూమికి మరో చోట పోడు చూపుతామని ఆశ చూపి ప్లాంటేషన్ చేసిన తర్వాత పోడుదారులపై బెదిరింపు చర్యలు పాల్పడటం సహేతకం కాదన్నారు. ప్లాంటేషన్ బాధితులది న్యాయమైన డిమాండ్ అని ఫారెస్టు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు. పోడుదారులకు న్యాయం జరిగే వరకు ఐద్వా అండగా ఉంటుందన్నారు. పోడుదారులను కలిసిన వారిలో ఐద్వా మండల కార్యదర్శి కే.ఉమావతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు పండగ కొండయ్య, వజ్జా రామారావు, కురసం శ్రీను, కనికరపు లక్ష్మినారాయణ, జాటోత్ కిషన్, పోడుదారులు కరపటి అరుణ, ఈసం లక్ష్మి, ఎస్.మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సన్నాహాలు

**ముదిగొండ జూలై 10 మహా:** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎంపికైన లబ్ధిదారుల ఇండ్లు నిర్మాణాలను వేగవంతం చేయాలని తాహశీల్దార్ సునీత ఎలిజిబెత్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై అధికారులకు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించేందుకు ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం దశలవారీగా అందజేస్తుందన్నారు.ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసేలా ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి మండలంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి అయిందని,ఓ మోడల్ ఇంటి నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మండల కేంద్రంలో రూ.5లక్షలతో ఓ మోడల్ ఇంటిని నిర్మాణం చేయించామన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంపై లబ్ధిదారులు,సెక్రెటరీలు, సుతారి మేస్త్రీలు,కార్మికులతో మండల స్థాయి అధికారుల బృందం వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అవగాహన కల్పించి వారి సందేహాలను ఆమె నివృత్తి చేశారు.లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.5లక్షల ఆర్థిక సహాయంతో 450 చదరపు అడుగుల నుండి 600 వరకు ఎస్ఎఫ్టీ విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకోవాలని,రూ 5 లక్షల వరకే ప్రభుత్వం ఇస్తుందని,గృహ నిర్మాణ శాఖ ఉప కార్య నిర్వహణాధికారి సాయిరాంరెడ్డి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకుండా అవసరమైన ఇసుక సరఫరాపై దృష్టి సారిస్తామని లబ్ధిదారులకు ఎన్ని ట్రాక్టర్ల ఇసుక అవసరమో హౌజింగ్ శాఖ ఏఈ గుర్తించి,ఇచ్చే లేఖ ఆధారంగా తహశీల్దార్ కార్యాలయంలో కూపన్ జారీ చేస్తారని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీడీఓ బండి భాస్కర్ రావు,ఏఈ బి సతీష్,ఎంపీఓ.వాల్మీకి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎరువులు వాడకంలో రైతులకు అవగాహన ఉండాలి

**ముదిగొండ జూలై 10 మహా:** పంటల సాగులో ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన ఉండాలని వ్యవసాయ శాఖ మధిర డివిజన్ సహాయ సంచాలకులు (ఏడిఏ) అన్నారు.మండల కేంద్రమైన ముదిగొండ పంచాయతీ శివారి రాఘవాపురంలో గురువారం పత్తి పంటను సందర్శించి,పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడారు.పత్తి సాగులో రసాయన ఎరువులు తగ్గించాలన్నారు.నానో యూరియా గురించి పలు సలహాలు,సూచనలు చెప్పి ఆయన రైతులకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో ఏఓ సరిత,ఏఈఓ ఏ మౌనిక పలువురు రైతులు పాల్గొన్నారు.



## 13న 31వ నెల నెల ఉచిత వైద్య శిబిరం

**నేలకొండపల్లి జూలై 10 మహా :** ఈనెల 13న ఆదివారం నేలకొండపల్లి సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమ రజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) సేవా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగే 31వ నెల నెల వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సేవా కమిటీ కన్వీనర్ ఎటుకూరి రామారావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో బీపీ షుగర్ తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ మెడిసిన్) డాక్టర్ ఎలమద్ది వినయ ఎంబిబిఎస్, ఎండి, డిఎం న్యూరాలజీ (న్యూరో ఫిజీషియన్) రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు రెండు రోజులు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ, షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమాచారం కొరకు 9490098225, 90308 97480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కెవి రామిరెడ్డి, కట్టెకోల వెంకన్న పాల్గొన్నారు.



# భద్రాచలం పరిరక్షణకు కవిత పోరుబాట

## రామాలయ భూముల రక్షణకై బీఆర్ఎస్ విజ్ఞప్తి

### చంద్రబాబుకు కవిత లేఖ.. ఐదు గ్రామాల విలీన దిశగా దూకుడు

**ఖమ్మం, మహా:** ఉమ్మడి రాష్ట్ర విభజన తరువాత తలెత్తిన భౌగోళిక, సాంస్కృతిక సమస్యలు ఇంకా పరిష్కారం కానివే. పోలవరం ప్రాజెక్టు పేరుతో 2014లో జరిగిన మండలాల బలవంతపు విలీనంతో తెలంగాణ ప్రజల హక్కులు తుడిచిపెట్టబడ్డాయని, భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం భూములు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ పరిపాలనలో ఉండటం సర్వత్రా ఆవేదనకు దారితీస్తున్నది. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి రాసిన లేఖలో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలిపేలా విజ్ఞప్తి చేయడం మళ్లీ ఈ అంశాన్ని చర్చలోకి తెచ్చింది. భద్రాచల ఆలయ భూముల పరిరక్షణ, ప్రజల ఉపాధి, సాంస్కృతిక గుర్తింపుల రక్షణ కోసం ఈ మార్పులు అవసరమని ఆమె హితవు పలికారు. తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి రాసిన లేఖ రాష్ట్రాల మధ్య సంస్కృతిక, భౌగోళిక పరస్పర సంబంధాలపై తీవ్ర చర్చకు దారి తీస్తున్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని యటపాక, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామాలను మళ్లీ తెలంగాణలో కలిపేలా ఆమె స్పష్టమైన విజ్ఞప్తి చేశారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో జరిగిన 'చీకటి ఆర్డినెన్స్' ద్వారా ఏడు మండలాలను ఏపీలో కలిపారు. అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ ఆర్డినెన్స్ కారణంగా భద్రాచలంతో ముడిపడిన ప్రాంతాలు అన్యాయం పాలయ్యాయని కవిత



లేఖలో పేర్కొన్నారు. కావాల్సిన నదీ జలాలు, విద్యుత్ పథకాల పరంగా తెలంగాణను వెనక్కి నెట్టి, లోయర్ సీలేరు పవర్ ప్లాంట్‌ను ఏపీకి తరలించి రాష్ట్రానికి విద్యుత్ సమస్యలు కలిగించారని ఆమె ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు ముంపు పేరిట భద్రాచల ఆలయాన్ని ముంచివేయాలని జరుగుతున్న చర్యలను ఆమె "రాముడి పేరుతో చేస్తున్న ద్రోహం"గా అభివర్ణించారు. భద్రాచలం రామాలయానికి చెందిన భూములు పురుషోత్తపట్నం రెవెన్యూ పరిధిలో ఉండటంతో ఇప్పుడు ఆ భూముల్లో అక్రమంగా కబ్జాలు జరుగుతున్నాయని, ఈ కబ్జాలను అడ్డుకునే ప్రయత్నం చేసిన దేవస్థానం ఈవో రమాదేవి దాడికి గురవడం బాధాకరమని కవిత పేర్కొన్నారు. ఇది సభ్యసమాజం తలదించుకునే ఘటన అని ఆమె మండిపడ్డారు. అదే సమయంలో, "రాముడి పేరు చెప్పుకుంటూ కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ నేతలు, ఆయన ఆలయాన్ని ముంచివేయాలనే కుట్రలు చేయడం దౌర్భాగ్యకరం" అని లేఖలో పేర్కొన్నారు. గ్రామాలు ఏపీలో ఉండటం వల్ల విద్య, వైద్యం, ఉపాధి వంటి ప్రాథమిక అవసరాల కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సిన దుస్థితిలో స్థానికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా, ఐదు గ్రామాల ప్రజలకు మానవతా దృక్పథంతో సహానుభూతి చూపాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. భద్రాచల ఆలయం గౌరవానికి, రాముడి పీఠ స్థలానికి ఏకత్వంగా పరిరక్షణ అవసరమని కవిత అభిప్రాయపడ్డారు. ఈ గ్రామాలను తిరిగి తెలంగాణలో కలిపేందుకు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

**ఖమ్మం, మహా:** సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి పెండింగ్ 36 అండర్ టేకింగ్స్ రైస్ మిల్లుల నుంచి మూడు రోజుల్లో రావాలని అన్నారు. అండర్ టేకింగ్స్ రాని రైస్ మిల్లులకు సీఎంఆర్ ఆపాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ పెండింగ్ 45



ఏసికే రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 2024-25 పెండింగ్ ఖరీఫ్ 45 ఏసికే వారం, పది రోజులలో వస్తాయని, సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు సన్నద్ధం కావాలని అన్నారు. రబీ సీజన్ సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ ప్రారంభించాలని, ప్రతి బాయిల్డ్ రైస్ మిల్లు నుంచి రోజు 2 ఏసికే, రా రైస్ మిల్లు నుంచి 1 ఏసికే చొప్పున మన జిల్లాలో ప్రతి రోజు 40 ప్లస్ ఏసికే సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ మిల్లుల వారీగా పెండింగ్ రైస్ డెలివరీ సంబంధించి సమీక్ష నిర్వహించి త్వరగా రైస్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఏ.ఎం.ఓ. మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, కార్యదర్శి, ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి జై తెలంగాణ అనలేదేం

- వాస్తు భయంతో సీఎం ఆఫీసుకే రాని నాయకుడు ఎలా పాలిస్తాడు?.
- కాంగ్రెస్ రైతులకు చేసిన అన్యాయం మర్చిపోలేం
- బీసీ హక్కుల కోసం సీపీఐ మౌనం ఎందుకు?
- "కొత్తగూడెం కాలుష్యంపై జాగ్రుతి పోరాటం
- విమానాశ్రయ సాధనలో కూడా జాగృతి ముందుంటుంది
- తెలంగాణ పట్ల కాంగ్రెస్ వైఖరి నాటకీయంగా మారింది
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**కొత్తగూడెం, మహా:** తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించిన ప్రజల త్యాగాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస గౌరవం లేదని, 'జై తెలంగాణ' అని ఒక్కసారి కూడా నినదించని ముఖ్యమంత్రి ఎలా రాష్ట్ర అభివృద్ధి చేస్తారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కొత్తగూడెంలో తెలంగాణ జాగృతి సభలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సభకు వందలాది మంది అభిమానులు హాజరై జాగృతి కండువాలు కప్పుకోవడం విశేషం. సభా ప్రాంగణం ఉత్తేజకరంగా మారింది. ప్రజలతో మమేకమైన కవిత మాట్లాడుతూ, "రేవంత్ రెడ్డి వాస్తు భయంతో సెక్రటేరియట్కు రాలేరు. కానీ మీడియా ముందు సవాళ్లు విసురుతుంటారు. ఇది ప్రజాస్వామ్యంలో హాస్యాస్పదం," అని ఎద్దేవా చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో అధికారంలో ఉన్న సీపీఐ పార్టీకి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వమని అడిగినప్పటికీ ఇప్పటివరకు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. "ఇది నియోజకవర్గ ప్రజల అవసరమా కాదు అని ఒక్కసారి ఆలోచించండి" అని ఆమె సూచించారు. బీసీలకు రాజకీయ అవకాశాలు పెంచాలని జాగృతి స్పష్టంగా కోరుతోందని చెప్పారు. తెలంగాణ రైతులకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ పాలననిదేనని, "రైతులు అడగకుండానే సాగు బీమా, రాయితీ విత్తనాలు, పింఛన్లు అందించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే" అని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, పురుగు మందులు, విత్తనాలు దొరకక రైతు జీవితం గందరగోళంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే ప్రజల మనసులను గెలిచాయని, పెళ్లి కానుకల పథకాలు, నెలవారి పింఛన్లు ఇప్పటికీ ప్రజలు మరిచిపోలేరన్నారు. "కాంగ్రెస్ నేతలు ఈ పథకాలను కొనసాగించడానికి నిస్సహాయంగా ఉన్నారు. కానీ ప్రజల గుండెల్లో బీఆర్ఎస్‌తోనే అభిమానం ఉంది," అని అన్నారు.

### కాలుష్యంపై జాగృతి పోరాటం

కొత్తగూడెం జిల్లాలో అధికంగా పరిశ్రమలు ఉన్నందున అక్కడ కాలుష్యం పెరిగిపోయిందని, ముఖ్యంగా బూర్గంపాడు ఐటీసీ పరిశ్రమ నుంచి అధిక కాలుష్యం వెలువడుతోందని ఆరోపించారు. కాలుష్యం నియంత్రణ కోసం తెలంగాణ జాగృతి తీవ్రంగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

### విమానాశ్రయం కోసం జాగృతి కృషి

ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, విమానాశ్రయం ఇప్పటికీ కలగా మిగిలిపోయిందని, విమానాశ్రయం కోసం తెలంగాణ జాగృతి ఉద్యమాలు చేపడుతుందని తెలిపారు. ఇది ప్రాంత అభివృద్ధికి కీలకం అని ఆమె స్పష్టం చేశారు.

### రేవంత్ సర్వే న్యాయబద్ధత ఏంటి?

"కేసీఆర్ ప్రభుత్వంలో బీసీ సర్వేలో 52 శాతం వచ్చినప్పుడు, ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్వేలో 46 శాతమే వస్తోందట. ఇది న్యాయబద్ధమైన సర్వేనా? ఇది ప్రజలను మోసం చేయడం కాదా?" అని కవిత ప్రశ్నించారు. రాజకీయ హక్కుల కోసం బీసీలకు ఆత్మబలిదానాలు చేసిన ఉద్యమ కారులకు ఇది తగిన గౌరవమా? అని అన్నారు. సార్వత్రిక అభివృద్ధి, సామాజిక సమగ్రత, ఆర్థిక స్థిరత్వం కోసం బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలే గత పదేళ్లలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపాయని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మార్గాన్ని కొనసాగించలేకపోతుందనే విమర్శలు అధికమవుతున్నాయి. జాగృతి పర్యటన ద్వారా ప్రజల సమస్యలు, స్థానిక అంశాలు మళ్లీ రాజకీయంగా దృఢంగా వెలుగులోకి వస్తున్నాయి.

## నేరస్తుడు కోసం గుండాల పోలీసులు గాలింపు



**నేలకొండపల్లి, జులై 10 మహా :** హత్యాచారం కేసులో నేరస్తుడు కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల పోలీసులు గురువారం గాలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన కుంభం వీరబాబు (25) అనే యువకుడు 2019 లో గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాచారం కు పాల్పడ్డాడు. అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు భద్రాధి కొత్తగూడెం న్యాయస్థానం వీరబాబు ను నేరస్తుడుగా ప్రకటించారు. న్యాయస్థానం కు హజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. న్యాయస్థానం ఆదేశాల మేరకు వీరబాబు కోసం గురువారం రాజేశ్వరపురంలో గుండాల సీఐ ఎల్.రవీందర్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఇంటి పరిసర ప్రాంతాలలో ఆరా తీశారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి వద్ద నేరస్తుడు కు సంబంధించిన వివరాలు సేకరించారు. 13-08-25 లోపు న్యాయస్థానంలో హజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. కావునా నేరస్తుడు గురించి తెలిస్తే... 8712682082, 8712682084 ఈ నెంబర్ల కు సమాచారం ఇవ్వాలని సీఐ రవీందర్ కోరారు.

## మృతుని కుటుంబానికి సీపీఐ(ఎం)నాయకులు పరామర్శ



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండల సీపీఐ(ఎం)కమిటీ సభ్యురాలు సురభాగ ధనమ్మానర్సయ్య కుమారుడు మోహన్‌బాబు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మోహన్‌బాబు సంస్మరణ కార్యక్రమంలో గురువారం పాటిమీదిగుంపులో జరిగింది. ఈకార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, మెరుగు రమణ, కొండబోయిన నాగేశ్వరరావు, సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, కొండబోయిన ఉమావతి హాజరైనారు. మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. మృతిని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు యనమనగండ్ల రవి, వల్లబోయిన కొండలరావు, అజ్మీర శోభన్ బాబు, ధరావత్ వినోద్ కుమార్, మన్నెం బ్రహ్మయ్య, కరపటి సీతారాములు, ఎర్రిపోతు భద్రయ్య, రేమల్లా వీరస్వామి, రేమల్ల బాబు, బచ్చల బుజ్జమ్మ, శేరు లలితమ్మ, పాయం అనసూయ, కరపటి లక్ష్మయ్య, ధరావత్ రవికుమార్, మాజీ సర్పంచ్‌లు కరపటి రాంబాయి, ధరావత్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అవసరం మేరకే ఎరువుల కొనుగోలు చేయండి



**దమ్మపేట ,జులై 10 మహా :** రైతులు తమ వ్యవసాయ సాగుకు అవసరమైన ఎరువులు ,పురుగుమందులను అవసరమైన మేరకే కొనుగోలు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వి.బాబూరావు రైతులకు తెలిపారు. మండలంలోని నాగుపల్లి ,నాచారం ,మొద్దులగూడెం ,దమ్మపేట పంచాయతీ లలో ఉన్న ఎరువులు ,పురుగుమందుల షాపులను మండల వ్యవసాయ అధికారి శీలం చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి తనిఖీలు చేశారు. షాపు యజమానులతో మాట్లాడుతూ రికార్డుల ను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ,రైతుల ఆధార్ ,పాస్ బుక్ ల నమోదులు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. అవసరం మేరకే రైతులకు ఎరువుల ను ,పురుగుమందులను విక్రయించాలని సూచించారు.

## ఘనంగా జాతీయ మత్స్య రైతుల దినోత్సవ వేడుకలు



**కూసుమంచి, జులై 10, మహా:** జాతీయ మత్స్య రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పి.వి. నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ఫిషరీస్ రీసెర్చ్ స్టేషన్, పాలేరు లో జూలై 10న అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పరిశోధన స్థానం అధిపతి, ప్రముఖ శాస్త్రవేత్త డా. ఎం. శ్యాం ప్రసాద్, యంగ్ ప్రొఫెషనల్ అరుణ్ కొండూరి హాజరై, మత్స్య రైతులతో మత్స్య రైతుల దినోత్సవ ప్రాముఖ్యతపై చర్చించారు. ఈ సందర్భంగా డా. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ మత్స్య రైతుల దినోత్సవం ఎందుకు ప్రతి ఏడాది జూలై 10న జరుపుకుంటున్నామన్న చారిత్రక నేపథ్యాన్ని వివరించడంతో పాటు, ఈ దినోత్సవం ద్వారా మత్స్య రైతుల సేవలకు గల గుర్తింపు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన సుమారు 20మంది ఉత్సాహభరిత మత్స్య రైతులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి



**కూసుమంచి, జులై 10, మహా:** వాసవి క్లబ్ నాయకన్ గూడెం కపుల్స్ ఆధ్వర్యంలో గురువారం నాయకన్ గూడెం గ్రామంలోని చందన స్కూల్లో 8 నుంచి 10 తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాసవి క్లబ్ జిల్లా ఆఫీసర్ బూర్లే వేలాద్రి నరసింహరావు మాట్లాడుతూ సమాజంలోని వివిధ వర్గాల పేద ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ముందంజలో ఉందని పేర్కొన్నారు. నాయకన్గూడెం వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు కారం శెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు అందించడం ద్వారా వారి చదువులకు ఆటంకం కలగకుండా వాసవి క్లబ్ చేస్తున్నటువంటి సేవలు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు కారం శెట్టి మోహన్ రావు చందన పాఠశాల ప్రిన్సిపల్ నాగార్జున అధిక సంఖ్యలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలంలో వెంకట్యా తండా గ్రామ శివారున వాహన తనిఖీ చేస్తుండగా మధ్యాహ్నం ఒంటి గంట పది నిమిషాలకు టీఎస్ 29 6103 గల నెంబర్ ఆటోలో డ్రైవర్ దుంప ప్రసాద్ తండ్రి పేరు ఐలయ్య వయస్సు 19 నల్లగొండ జిల్లా వాసి నాలుగున్నర కేజీల గంజాయి రెండు మూటలను పట్టుకున్నారు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ ఎస్సై ఏ రాజేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి అక్రమ తవ్వకాలను నిలిపివేయండి



**కూసుమంచి, జులై 10, మహా:** కూసుమంచి మండల పార్టీ అధ్యక్షురాలు చందనబోయిన పుణ్యవతి ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ ఏఈ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో స్టేట్ కౌన్సిల్ నెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూసుమంచి గ్రామంలోని గంగాదేవి చెరువు లో మట్టిని ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ మట్టి దందాకి తెర లేపారు సుమారు కొన్ని రోజులుగా రాత్రిపూట జేసీబీ లతో వేలాది ట్రక్కుల మట్టిని ఇటుక బట్టీలు కు గ్రామంలోని వ్యక్తులకి రవాణా చేశారు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి దందాను కొనసాగిస్తున్నారు ఇట్టి విషయంపై ఇరిగేషన్ అధికారులు మౌనంగా ఉండటాన్ని అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోరట్ల వీరన్న, మండల నాయకులు బాదావత్ శంకర్, మంద రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజులు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

## ఖమ్మం కలెక్టరేట్ వద్ద విద్యార్థుల ధర్నా

### పాల్గొన్న వందలాది విద్యార్థులు



**ఖమ్మం అర్బన్, మహా:** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వద్ద విద్యార్థులు భారీగా ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట జరిగిన ఈ ఆందోళనలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. "స్కాలర్‌షిప్ మాకు హక్కు %-% బిక్ష కాదు" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు మాట్లాడుతూ, "2004లో మొదలైన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయి. గత ప్రభుత్వాలు 5000 కోట్ల పైగా నిధులను ఇతర పథకాల కోసం వినియోగించగా, ప్రస్తుత ప్రభుత్వం 18 నెలలు గడిచినా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు" అని విమర్శించారు. అలానే, విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ కళాశాలలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాల్సి ఉన్నా, వారంతా కష్టాల్లో ఉన్నారని చెప్పారు.

### సీఎం మాటలు, చర్యల్లో భేదం

మా ప్రభుత్వం వచ్చిన తర్వాత స్కాలర్‌షిప్‌లు పూర్తి స్థాయిలో ఇస్తాం అని మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు ఆర్థిక పరిస్థితులు బాగాలేవు అంటూ మాట తప్పుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలకు జీతాలు ఇవ్వగలిగే ప్రభుత్వం విద్యార్థుల బకాయిలు మాత్రం ఎందుకు ఇవ్వలేకపోతుంది?" అని ప్రశ్నించారు.

### ఛలో హైదరాబాద్ హెచ్చరిక

విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే "ఛలో హైదరాబాద్" కార్యక్రమానికి పిలుపునిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా ఎటువంటి ప్రయోజనం జరగలేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ విమర్శించారు. "ఇలా కొనసాగితే జిల్లాలో మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం" అని స్పష్టం చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు వి.రాజు, సహాయ కార్యదర్శి డి.వెంకటేష్, విద్యార్థి నేతలు వరుణ్, హారిష్, మణికంఠ, వినోద్, సుశాంత్, సాయికుమార్, ప్రేమ్‌కుమార్, సుకన్య, ప్రవళిక, భాను తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయాలలో ఘనంగా గురుపౌర్ణమి



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలంలోని సాయిబాబా మందిరాలలో గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కారేపల్లి, బీక్యాతండా సాయిబాబా ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక హారతులు సమర్పించారు. భీక్యాతండాలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదానాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రప్రకాష్, అజ్మీరా బిచ్చ నాయక్, గణితి నారాయణ లు ప్రారంభించారు. ఈకార్యక్రమాలలో మాజీ సర్పంచ్ అజ్మీర అరుణ, సీనియర్ నాయకులు అజ్మీర వీరన్న, కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, మేదరి టోనీ, దొంకేన రవీందర్, బీఆర్ఎస్ నాయకులు జడల వెంకటేశ్వర్లు, గ్రామపెద్దలు వాంకుడోత్ కరణ్ సింగ్, భూక్య రాజేష్, వాంకుడోత్ లకపతి, దేవిలాల్, సురేష్, భూక్య రాంకి, రామకఅష్ణ, కిరణ్, సాయి, అంకి, వట్టం రామ్మూర్తి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వేషంలో దోపిడీ గాధ!

## ఖాకీల చేతిలో మిర్చి వ్యాపారి విలపు కథ

## ఏసీపీ గారి 'ఆపరేషన్'... లక్షల నగదు గల్లంతు!

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలోని వ్యవసాయ మార్కెట్‌లో చోటుచేసుకున్న సంచలనాత్మక దోపిడీ ఘటనలో ఒక ఏసీపీ, ఇద్దరు కానిస్టేబుళ్లు శాఖాపరమైన శిక్షల బారిన పడ్డారు. పదవిని పక్కదారి పట్టించి, చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన పోలీస్ సిబ్బందిపై ఖమ్మం పోలీస్ కమిషనరేట్ చర్యలు తీసుకుంది. ఒకవైపు పోలీసులపై ప్రజల్లో నమ్మకం నెలకొల్పాల్సిన బాధ్యత ఉండగా, మరొకవైపు మిర్చి వ్యాపారిని బెదిరించి భారీగా నగదు దోచుకున్న దారుణ ఘటన ఖమ్మంలో భయానక చర్చకు దారితీసింది. ఈ ఘటనలో ప్రధాన పాత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖమ్మం సిటీ ట్రెయినింగ్ సెంటర్ లో ఏసీపీగా పనిచేస్తున్న రవిని రాష్ట్ర డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అంతేకాకుండా, ఆయనకు గన్ మెన్‌గా, డ్రైవర్‌గా వ్యవహరిస్తున్న కానిస్టేబుళ్లు నాగరాజు, ఉపేందర్‌లను సస్పెండ్ చేస్తూ ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నిర్ణయం తీసుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఓ మిర్చి వ్యాపార సంస్థకు చెందిన గుమస్తాను ఇద్దరు కానిస్టేబుళ్లు బెదిరించి, దాదాపు రూ.6 లక్షల నగదును లూటీ చేసినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. అయితే బాధితుల నుంచి ఎటువంటి అధికారిక ఫిర్యాదు నమోదు కాకపోవడంతో క్రిమినల్ కేసుగా నమోదు కాలేదు. కానీ జరిగిన



పరిణామాలపై సీపీ సునీల్ దత్ స్వయంగా శాఖాపరమైన విచారణ చేపట్టి, నిజానిజాలు వెలికితీశారు. ఈ విచారణలో ఏసీపీ రవి వ్యవహార శైలి, నిర్లక్ష్యం, నేర సంఘటనపై స్పందనపరమైన లోపాలు స్పష్టమవడంతో, ఆయనను డీజీపీ ఆఫీసుకు బదిలీ చేస్తూ చర్యలు తీసుకున్నారు. మరోవైపు ప్రత్యక్షంగా దోపిడీలో పాల్గొన్న ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారు. ఈ వ్యవహారంలో గమనించదగ్గ మరో అంశం ఏమిటంటే, దోపిడీ ఘటనకు సంబంధించి ఓ స్థానిక విలేకరి పాత్ర కీలకంగా ఉన్నట్లు పోలీసు దర్యాప్తులో ప్రాథమికంగా వెల్లడైంది. ఆ విలేకరి సమాచారం ఇవ్వడమే కాకుండా, మొత్తం వ్యవహారంలో సమన్వయకర్తగా వ్యవహరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు జరుగుతోంది.

### నిబద్ధతపై ప్రశ్నలు

ఈ ఘటన పోలీస్ వ్యవస్థపై గంభీరమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. శాంతి భద్రతల కోసం పని చేయాల్సినవారు పక్కదారి పట్టడం వల్ల, ప్రజలలో భద్రతపై నమ్మకం కదిలిపోతుంది. పోలీస్ విభాగం తమ వర్గంలోనే ఉన్న దురాచా రులను బయటకు తీసి చర్యలు తీసుకోవడం స్వాగతార్హమైనదే అయినా, ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం మిన్నగా కనిపిస్తోంది. ఇటువంటి పరిణామాలు పోలీస్ వ్యవస్థలో పరిష్కారమయ్యేంతవరకు, ప్రజలలో పలు అనుమానాలు కొనసాగుతాయి. పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించే స్థంభాలుగా ఉండాల్సిన సమయంలో, నేరాలకు పాల్పడడం అత్యంత దిగజారుడు చర్యగా భావించాల్సిందే. ఈ ఘటన, దాని దర్యాప్తు, దానిపై తీసుకున్న శాఖాపరమైన చర్యలు ఒక హెచ్చరికగా మారాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎరువులు వాడకంపై రైతులకు అవగాహన



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు అధ్యక్షాన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో న్యానో యూరియా, న్యానో డి ఎ పి, మునగ సాగు, ఫామాయిల్ సాగు, పంట ఎదుగుదల, భూసారం గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఇల్లందు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, ఇల్లందు ఏడిఏ జి.లాల్ చంద్, మండల వ్యవసాయ శాఖ అధికారి అన్న పూర్ణ , కోయగూడెం ఏఈఓ శ్రావణి, పిఎసిఎస్ డైరెక్టర్లు , స్టాఫ్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## యూటీ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి..



**కూసుమంచి, జులై 10, మహా:** పాలేరు ఎన్ఎస్పీ కాలువలో నిర్మాణం చేస్తున్న యూటీ పనులు దాదాపుగా పూర్తి కావొచ్చాయని, రాత్రింబవళ్ళు పనులు చేస్తూ వేగవంతం చేశామని నీటిపారుదల శాఖ జిల్లా అధికారి మంగళంపూడి వెంకటేశ్వర్లు అన్నారు. పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని తరలించే ప్రధాన కాలువ యూటీ గత సంవత్సరం వరదలకు తెగిపోగా నూతనంగా నిర్మిస్తున్న యూటీ (అండర్ టన్నెల్) పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయన్నారు. గురువారం పాలేరు వద్ద నిర్మిస్తున్న యూటీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలో రైతులకు సాగునీటికి ఇబ్బందులు తలెత్తోద్దని మంత్రి సూచించిన నేపథ్యంలో పనులు ఇప్పటికే యూటీ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, మిగిలిన పనులు కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ఇంకో వారంలో నీటి సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కూసుమంచి మాజీ ఎంపీపీ యడెల్లి ముత్తయ్య కాలువ పనులు త్వరగా పూర్తి చేసి రైతులకు నీరందించాలని ఎస్ఈని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం అనుకూలించక, వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో కొంత జాప్యం జరిగిందని, అన్నింటినీ అధిగమించి ప్రస్తుతం నీటిని సరఫరా చేసే స్థితికి చేరుకున్నామని అన్నారు. ఇప్పటికే చిన్నకాలువ నుంచి రైతులకు ఇబ్బంది లేకుండా నారుమళ్లకోసం నీటిని విడుదల చేశామన్నారు. రైతులు ఆ నీటితో నారు పెంచుకుంటే ఈ లోగా ప్రధాన కాలువ అందుబాటులోకి వస్తుందని, ఇబ్బంది లేకుండా నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గుత్తేదారుతో పనులు త్వరతగతిన పూర్తి చేయాలని, రైతులంతా ఎదురు చూస్తున్నారని, సకాలంలో నీరందించి రైతుల మన్ననలు పొందాలని సూచించారు. ఆయన వెంట డీఈలు, జేఈలు, గుత్తేదారు, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇదేమి వింత నిరసన?

**దమ్మపేట , మహా :** బస్టాండ్ లో బస్సులు మాత్రమే రావాలని ,వాణిజ్య కేంద్రంగా మార్చవద్దని స్థానిక పట్టణ యువత గత 10 రోజులుగా నిరసనలు చేపట్టింది. రిలే నిరాహారదీక్ష తో మొదలైన నిరసన కార్యక్రమం వింత పోకడలు పోతూ రోజుకో విధమైన వింత తో పలువురు ని ఆకట్టుకుంటుంది. నేటికి 12వ రోజుకు చేరుకుంది. విషయం ఏమంటే దమ్మపేట మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ 1994 లో ప్రారంభించబడింది. అందుకు అవసరమైన స్థల సేకరణ ఆనాటి దమ్మపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఉన్నటువంటి కక్కిరాల ధర్మలింగేశ్వరరావు చేపట్టారు. వ్యవసాయ భూమిగా ఉన్నటువంటి పంచాయతీ వర్కర్ మహమ్మద్ లతీఫ్ అనే పంచాయతీ సిబ్బంధి నుండి ఆనాడు దాదాపుగా 7 నుండి 8 ఎకరాల మేరకు స్థలాన్ని సేకరించి నట్టు గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. అంతా స్థలం అన్యాక్రాంతం కాగా బస్టాండ్ కు మాత్రం షుమారుగా నాలుగు ఎకరాలు స్థలం మిగిలినట్లు తెలుస్తోంది. ఐతే ఈ స్థలంలో బస్టాండ్ నైతే నిర్మించారు గానీ ,మండలపల్లి నుండి దమ్మపేట కు బస్సులు రాకుండా పక్కా ప్రణాళికతో చేసినట్లు స్థానికులు కొందరు బాహాటంగా చర్చించుకుంటున్నారు. బస్సులు రాకుండా చేసిన బస్టాండు లోకి పెట్రోలుబంక్ నిర్మాణం చేయడానికి అనుమతులు ఎవరు ఇచ్చారంటూ ,వెంటనే నిర్మాణ పనులను నిలిపివేయాలంటూ స్థానిక యువత కొందరు నిరసనలు చేపట్టారు. ముందుగా తుడుందెబ్బ నాయకులు ,ఆదివాసి నాయకులు ఈ రిలేనిరాహార దీక్ష ను ప్రారంభించి రెండురోజులపాటు కొనసాగించారు. స్పందన అంతంతమాత్రంగానే ఉండటంతో స్థానికంగా ఉన్న కొందరు యువత వారికి సహకారాన్ని అందిస్తూ



మొదటిసారిగా నల్లని దుస్తులను మాస్క్ లుగా ధరించి ,మౌన ర్యాలీ జరిపారు. పట్టణ బంద్ కు పిలుపునిచ్చారు. స్పందించిన పట్టణ వాసులు పూర్తిగా వ్యాపార సముదాయాలను మూసి వేసి సంఘీభావం ప్రకటించారు. ఆ తర్వాత రోజు గంగిరెద్దుకు తమ నిరసన పత్రాన్ని అందించారు. ఆ తర్వాత రోజు చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. నిరసనకారులు గురువారం వింత నిరసనకు తెరలేపారు. వారి నిరసనను అధికారులు పట్టించుకోకుండా చులకనగా చూస్తున్నారనే ఆవేదనతో పెట్రోలుబంక్ నిర్మాణ ప్రదేశంలో పిండ ప్రధాన







కార్యక్రమం చేపట్టారు. అంటే సహజంగా మృతి చెందిన వారికి చేసే పెద్ద కార్యక్రమం . దీని ని చేయడం అంటే ఎంతటి అసహనానికి గురై ఉంటారో అనేది ఆలోచన చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు పూర్తిగా పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని రద్దుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జాప్యం చేస్తే కాంట్రాక్ట్ రద్దు చేస్తాం

- సింగరేణి సీఎండీ బలరామ్ హెచ్చరిక
- మొదటి, రెండవ దశ లో చేపట్టిన ప్లాంట్ల నిర్మాణాలను అక్టోబర్ లోపు పూర్తి చేయాలి
- బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ పనులను ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆదేశం
- సోలార్ ప్లాంట్ల నిర్మాణాలపై జరిపిన సమీక్షలో సింగరేణి చైర్మన్



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ చేపట్టిన సోలార్ ప్లాంట్ల నిర్మాణాలను ఒప్పందంలో పేర్కొన్న కాల పరిమితికి లోబడి పూర్తి చేయాలని, నిర్మాణ పనుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఏజెన్సీల కాంట్రాక్టులు రద్దు చేస్తామని, బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరించారు. సింగరేణి భవన్ లో గురువారం సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై అధికారులు మరియు సంబధిత కాంట్రాక్టర్లతో ప్రత్యేకించి సమీక్షించారు. మొదటి దశలో ఇంకా పూర్తి చేయాల్సి ఉన్న 54.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం, రెండవ దశలో పూర్తి చేయాల్సి ఉన్న 67.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియ పై ఆయన నిశితంగా సమీక్షించారు. ఈ నిర్మాణాలను నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయకుండా, తీవ్ర జాప్యం చేస్తున్న నిర్మాణ ఏజెన్సీలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిల్లుల చెల్లింపుల విషయంలో సింగరేణి సంస్థ నుంచి ఎటువంటి జాప్యం లేనప్పటికీ నిర్మాణ సంస్థలు తమ పనులను సకాలంలో పూర్తి చేయకపోవడం శోచనీయమన్నారు. ఇకనైనా సరే ఇచ్చిన పనులను అక్టోబర్ నెల నాటికి వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఇకపై ఎటువంటి పొడిగింపులు ఉండవని స్పష్టం చేశారు. నిర్మాణ ఏజెన్సీలకు ఇదే చివరి అవకాశంగా భావించాలని, నిర్మాణాలను అక్టోబర్ కల్లా పూర్తి చేయనట్లయితే సదరు ఏజెన్సీకి ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేయడం జరుగుతుందని, పనుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహించిన వారిని కంపెనీలో బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని కూడా ఆయన హెచ్చరించారు. నిర్మాణ పనులను అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయడానికి సింగరేణి సోలార్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్లాంట్ల పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయించకపోతే సంబంధిత అధికారుల పనితీరును వారి సర్వీస్ రికార్డులతో నమోదు చేస్తామని హెచ్చరించారు. మందమర్రిలో 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బి.ఇ.ఎస్.ఎస్) వ్యవస్థ పనులను కూడా ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు కాగా కేంద్ర ప్రభుత్వ సూర్య ఘర్ యోజన పథకం కింద సింగరేణిలో వివిధ భవనాలపై చేపట్టిన 32.75 మెగావాట్ల రూఫ్ టాప్ ప్లాంట్ల నిర్మాణపు పనులన్నీ డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్యనారాయణ రావు, ఈడీ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, జనరల్ మేనేజర్ (సోలార్) బి.సీతారామం, జనరల్ మేనేజర్ (వర్క్ షాప్) ఫ్రిజరాల్డ్, పీపీడీ(హెచ్‌వోడీ) విశ్వనాథరాజు, సంబంధిత ఏరియా ఇంజినీర్లు, సోలార్ ప్లాంట్ల ఇంజినీర్లు, వర్క్ షాప్ ఇంజినీర్లు మరియు వివిధ కాంట్రాక్టు ఏజెన్సీల ప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు.

# నానో యూరియా వినియోగంతో రైతులకు మేలు





**కూసుమంచి, జులై 10, మహా:** కూసుమంచి మండలంలోని గురువాయిగూడెం గ్రామంలో సారబుడ్ల కృష్ణారెడ్డి అనే రైతు ప్రత్తి వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్ తో నానో యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు. సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40% కాగా నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ ఈ నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని , ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని , విచక్షణ రహితంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు.కూసుమంచి మండల ఏఈవోలు మరియు రైతులు పాల్గొన్నారు.